


ఎల్బీనగర్ పాత గ్రామంలో కూరగాయల చిరు వ్యాపారికి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ఇచ్చి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస్‌రావు తదితరులు



ఎల్బీనగర్ పాత గ్రామంలో ప్రచారానికి వెళ్లిన ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఓ అవ్వను పలుకరించగా.. నా ఓటు నీకే బిడ్డా అంటూ భరోసా ఇస్తున్న ఓ వృద్ధురాలు

# అభివృద్ధికి పట్టం కట్టండి

- గులాబీ జెండా.. నిరుపేదలకు అండ
- బీఆర్ఎస్‌తో పేదల జీవితాల్లో వెలుగులు
- సీఎం కేసీఆర్ పథకాలు దేశానికే ఆదర్శం
- ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించా
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి
- ఇంటింటి ప్రచారంలో గులాబీ శ్రేణులు
- బ్రహ్మరథం పట్టిన ప్రజలు

ఎల్బీనగర్, నవంబర్ 24: ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ఎల్బీనగర్ పాతగ్రామం, మజీద్ గల్లీ ప్రాంతాల్లో ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస్‌రావుతో కలిసి పాదయాత్రతో కాలనీ వీధుల్లోకి వెళ్లిన ఎమ్మెల్యేకు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. చిరు వ్యాపారులను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కూరగాయల వ్యాపారి వద్ద ప్రజలకు కూరగాయలు అమ్మి, ఇస్త్రీ కొట్టు వద్ద ఇస్త్రీ చేసి, టీ కొట్టులో టీ కాచి ఇచ్చి వినూత్నంగా ప్రజలతో మమేకమై బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. బస్తీల్లో అడుగడుగునా స్వాగతాలు పలికి హారతులిచ్చి, తిలకాలు దిద్ది మా ఓటు మీకేనంటూ ప్రజలు భరోసా ఇస్తూ ప్రచారంలో వారు కూడా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వృద్ధులు సుధీర్‌రెడ్డిని కలిసి తామంతా బీఆర్ఎస్‌కే మద్దతు ఇస్తున్నామంటూ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎల్బీనగర్ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నానని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం ఎన్నికల బరిలో నిలిచిన ప్రతిపక్ష నాయకుల కళ్లబొల్లి మాటలను నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వరప్రసాద్‌రెడ్డి, శ్రీధర్, ఇంద్రాజీ, భాస్కర్ గంగపుత్ర, నర్సింహ గుప్తా, తిలక్‌రావు, పాషా, షఫీ, కిట్టు, చంద్రశేఖర్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

***జోరుగా బీఆర్ఎస్ ప్రచారం***

మన్సూరాబాద్, నవంబర్ 24: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతుగా ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్బీనగర్, మజీదుగల్లీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పాటు పడుతున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. దళితబంధు పథకం ప్రవేశపెట్టి మాదిగల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న సీఎం కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిడి రాంచందర్, ఎల్బీనగర్ ఎమ్మార్పీఎస్ టీఎస్ అధ్యక్షుడు పంతం ఉపేందర్, ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ప్రధానకార్యదర్శి జీడీ నర్సింహ మాదిగ, జాతీయ మహిళా అధ్యక్షురాలు ఆకారపు రుక్కమ్మ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంఘపాక యేసోప్, ఎల్బీనగర్ ఇన్‌చార్జి కూరుపాటి జగదీశ్, నాయకులు మెండికత్తి ఎల్లన్న, సంజన్న, నరసింహ, సైదులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

***నాగోల్‌లో ప్రచారం నిర్వహించిన మాజీ కార్పొరేటర్***

బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతుగా నాగోల్ డివిజన్ పరిధి ద్వారకానగర్, సెవన్‌హిల్స్‌కాలనీ, స్వాతి గార్డెన్, సౌత్‌ఎండ్ పార్కు కాలనీల్లో శుక్రవారం మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కత్తుల రాంబాబు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోచబోయిన గణేశ్‌యాదవ్, సతీశ్‌యాదవ్, దూగుంట్ల నరేశ్, ప్రమీల, సుర్వి రాజుగౌడ్, గౌరి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

***సీఎం కేసీఆర్ భరోసాతో కారు గుర్తుకు ఓటేసి గెలిపించండి***

హయత్‌నగర్, నవంబర్ 24: బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో, కేసీఆర్ భరోసాతో కారు గుర్తుకు ఓటువేసి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్ గౌడ్, ఉపాధ్యక్షుడు ఏర్పుల దేవ ప్రసన్నకుమార్ అభ్యర్థించారు. శుక్రవారం హయత్‌నగర్ డివిజన్‌లోని వసంతనగర్, దత్తాత్రేయనగర్, పరమేశ్వరి కాలనీ, శివశక్తినగర్, ఖాదీ బోర్డు కాలనీ, సత్యనగర్, సిద్ధివినాయకనగర్, శంకర్‌నగర్, వాసవి కాలనీ, పద్మాలయ, శుభోదయ కాలనీల్లో ఇంటింటికీ బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో సౌభాగ్యలక్ష్మి ద్వారా పేద మహిళలకు రూ.3వేలు, ఆసరా పింఛను నెలకు రూ.5,016, వెనుక బడిన వర్గాల వారికి గ్యాస్ సిలిండర్ రూ.400లకు, అన్నపూర్ణ పథకం కింద తెల్లరేషన్ కార్డుదారులకు సన్న బియ్యం, రైతుబంధు ఎకరాలకు ఏటా రూ.16 వేలు, కేసీఆర్ ఆరోగ్య రక్ష ద్వారా ఆరోగ్య బీమా కవరేజీ రూ.15 లక్షలకు పెంచబడుతుందని వివరించారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరగడానికి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సింగిరెడ్డి మల్లీశ్వరిరెడ్డి, సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ముత్యాల చంద్రశేఖర్‌రావు, వెంకటేశ్వరరావు, మోహన్‌రెడ్డి, శ్రీకాంత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

***సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి***

ఎల్బీనగర్, నవంబర్ 24: ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు జక్కల శ్రీశైలం యాదవ్, బేర బాలకిషన్, బబ్బురి ఆనంద్‌కుమార్ గౌడ్ కోరారు. శుక్రవారం గడ్డి అన్నారం డివిజన్ నేజాతీనగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చేగోని అశోక్ గౌడ్, ఐలేని నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ ఎన్నికల నేపథ్యంలో సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో రిటర్నింగ్ అధికారి పంకజ ఆధ్వర్యంలో ఈవీఎంల కమిషనింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ కమిషనింగ్ పనులను పరిశీలించారు. – ఎల్బీనగర్, నవంబర్ 24

## సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం

- లంబాడి పొలిటికల్ జేఏసీ అధ్యక్షుడు మల్లేశ్ నాయక్

వనస్థలిపురం, నవంబర్ 24: ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని లంబాడీల పొలిటికల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మల్లేశ్ నాయక్ తెలిపారు. శుక్రవారం బీఎన్‌రెడ్డినగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఊహించని విధంగా అభివృద్ధి జరిగిందని.. దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఫ్లై ఓవర్‌లు, స్కైవేలు, అండర్‌పాస్‌లు అందుకు సాక్షాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీవి దివాలాకోరు రాజకీయాలన్నారు. ఎల్బీనగర్‌లో ఎప్పుడు సమస్య వచ్చినా కనిపించని ఆయన ఇప్పుడు నేను లోకల్ అని చెప్పడం సిగ్గుచేటన్నారు. హయత్‌నగర్‌లో వరదలు వచ్చినప్పుడు ఎక్కడున్నాడని ప్రశ్నించారు. నిజామాబాద్ ఎంపీగా పనిచేసిన ఆయన ఒక్క మంచి పని కూడా చేసింది లేదన్నారు. ఇప్పుడు కొత్తగా ఎల్బీనగర్‌ను ఏం ఉద్ధరిస్తాడని విమర్శించారు. బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డిది అక్రమాల చరిత్ర అన్నారు. ఎంతో మందిని మోసం చేసిన ఆరోపణలు ఉన్నాయన్నారు. సంపూర్ణ థియేటర్ విషయంలో సొంత కుటుంబీకులను మోసం చేసినట్లు వార్తలొచ్చాయన్నారు. సొంతవారిని చూసుకోలేని వ్యక్తి నియోజకవర్గానికి ఏం న్యాయం చేస్తాడని ప్రశ్నించారు. నిరంతరం ప్రజల్లో ఉన్న ప్రజా నాయకుడు సుధీర్‌రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. నియోజకవర్గంలో ఉన్న లంబాడాలందరిని ఏకతాటిపైకి తీసుకు వస్తామన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి సుధీర్‌రెడ్డిని గెలిపిస్తామన్నారు. సమావేశంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీను నాయక్, కార్యదర్శి మురళినాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకుడు బన్సీలాల్ నాయక్, బంజార జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు మైనార్టీల సంపూర్ణ మద్దతు..

- మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్

హయత్‌నగర్, నవంబర్ 24: సీఎం కేసీఆర్ మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేశారని, హయత్‌నగర్ మండల పరిధిలోని మైనార్టీల మద్దతు సంపూర్ణంగా బీఆర్ఎస్ పార్టీకి ఉంటుందని మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఆజాం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హయత్‌నగర్ మండలంలోని మైనార్టీలు, యువకులు, మహిళలు, వృద్ధులు, మతపెద్దలందరూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధిని గుర్తుచేసుకోవాలని సూచించారు. మైనార్టీల సంక్షేమం కోసం షాదీముబారక్, మైనార్టీలకు లోన్లు, మైనారిటీ బంధు, మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్, కళాశాలలు, కంటి వెలుగు, డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయింపు, ఇంటింటికీ నల్లా, రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ, కేసీఆర్ కిట్, హరితహారం, మిషన్ భగీరథ, సీఎం సహాయ నిధి, గృహలక్ష్మి, 24 గంటల కరెంట్ సరఫరా వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని వివరించారు. ఎల్బీనగర్‌లో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రత్యేకంగా 118 జీఓ ద్వారా భూరిజిస్ట్రేషన్ సమస్యను శాశ్వతంగా పరిష్కరంచారని కొనియాడారు. నియోజకవర్గంలో మరింత అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

